



# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక







సంపుటి: 01 సంచిక : 250. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ ఆదివారం.22.06.2025 పేజీలు:4, వెల:రూ.1.00


# మళ్లీ నీళ్ల లొల్లి!

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: బనకచర్ల ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ హాట్‌టాపిక్. మిగిలిన ప్రజాసమ స్యలన్నింటినీ పక్కకు నెట్టేసి, రెండు రాష్ట్రాల సీఎంలు ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. అక్కడి నుంచే ఇద్దరం కూర్చుని మాట్లాడుకొని సమస్యల్ని పరిష్కరించుకుంటామని చెప్తున్నారు. రెండు రాష్ట్రాల సమస్యను ఢిల్లీ చుట్టూ తిప్పి, మన బలాలు, బలహీనతల్ని మోడీ సర్కార్ చేతిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ విషయంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) రాజకీయ ఎత్తుగడ ఫలించినట్టే కనిపిస్తుంది. బీజేపీకి మేం వ్యతిరేకం అని బీఆర్ఎస్ ప్రకటించినా, వారి పట్ల ప్రజల్లో అనుమానాలు కొనసాగుతూనే ఉన్నాయి. చివరకు ఇదే విషయంలో కవిత రూపంలో బీఆర్ఎస్ పార్టీలోనే ముసలం పుట్టిన విషయం తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి, లోక్‌సభ ఎన్నికల్లో డిపాజిట్లే గల్లంతై, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేసే ధైర్యం కూడా చేయలేక చేతులెత్తేసిన బీఆర్ఎస్‌కు త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బలాన్ని నిరూపించుకోవడం తప్ప నిసరి. అక్కడా దెబ్బతింటే, ఇక పార్టీ భవిష్యత్ పైనే అనుమానాలు తలెత్తే ప్రమాదాలు పొంచి ఉన్నాయి. బనకచర్ల సమస్య తీవ్రమైందే. దానిపై కచ్చితంగా చర్చ జరగాల్సిందే. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు అసలు విషయాన్ని వదిలేసి నీది తప్పు అంటే, కాదు నీదే తప్పు అని రాజకీయ విమర్శలకు దిగడం ప్రజా సమస్యల్ని పక్కతోవ పట్టిస్తున్నట్టే ఉంది! కాంగ్రెస్, బీఆర్ఎస్ రాజకీయ ప్రత్యారోపణల మధ్య బీజేపీ ఆటలో అరటిపండులా, గోడమీది పిల్లిలా కేంద్రం దృష్టికి తీసుకెళ్తాం అంటూ ముక్తాయింపునిస్తున్నది.

ఏపీ వాదన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా బనకచర్ల ప్రాజెక్ట్‌ను సమర్థించుకుంటూ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్లు చేసింది. వృధాగా సముద్రంలో కలుస్తున్న నీటిని వాడుకుంటే తప్పేంటని ప్రశ్నిస్తుంది. తెలంగాణ ప్రాజెక్టులపై ప్రత్యారోపణలు చేస్తుంది.

కేంద్రం చోద్యం

కేంద్రంలోని మోడీ సర్కార్ ఈ వ్యవహారంలో చోద్యం చూస్తున్నది. అపెక్స్ కమిటీ సమావేశం నిర్వహిస్తామని ప్రకటించింది. కానీ రెండు రాష్ట్రాల మధ్య నీటివాటాల సంగతిని తేల్చకుండా, కేవలం ఈ ఒక్క సమస్యపైనే అపెక్స్ కమిటీ సమావేశం ఏంటని తెలంగాణ ప్రభుత్వం ప్రశ్నిస్తున్నది.

బీజేపీ డబుల్‌రోల్

బనకచర్ల జలవివాదంలో రాష్ట్ర బీజేపీ నేతలు నీళ్లు నములుతున్నారు. పైకి తెలంగాణకు అన్యాయం జరగనివ్వం అని చెప్తున్నారు. రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రి జీ కిషన్‌రెడ్డి కేంద్ర జలశక్తి మంత్రిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. సమస్యను పరిష్కరించాల్సిన వారే, వారి ప్రభుత్వానికే వినతిపత్రాలు ఇచ్చుకోవడం విచిత్రం. ఇక సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన అఖిలపక్ష ఎంపీల సమావేశంలోనూ 'కేంద్రం దృష్టికి తీసుకెళ్తాం' అని చెప్పి ఆపార్టీ నేతలు సైలెంట్ అయిపోయారు. బహుశా మోడీ సర్కారుకు చంద్రబాబు అవసరం ఆపార్టీ నేతల్ని గట్టిగా మాట్లాడనివ్వట్లేదేమో అనే చర్చ ప్రజల్లో జరుగుతున్నది.

స్థానిక సమరం

రాష్ట్రంలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగబోతున్నాయి. ఎప్పుడో జరగాల్సిన ఈ ఎన్నికలు వివిధ కారణాలతో వాయిదా పడుతూ వస్తున్నాయి. జులై, ఆగస్టు నెలల్లో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తుంది. ఈ మేరకు ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధుల బృందం రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులతో భేటీ అయ్యారు. జిల్లాల్లోనూ ఎన్నికల ఏర్పాట్లపై రిటర్నింగ్ అధికారులతో చర్చలు జరిపారు. త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది.

ఇదీ వ్యూహం

స్థానిక సమరంలో క్షేత్రస్థాయిలో రైతాంగాన్ని తమ పక్షానికి అనుకూలంగా



మలుచుకొనేందుకు బనకచర్ల అంశం కూడా రాజకీయపార్టీల అజెండాలో చేరే అవకాశం ఉంది. రైతు పక్షపాతులం అని చెప్పుకొనేందుకు అధికార, ప్రతిపక్షపార్టీలు దీన్నే ప్రధాన అంశంగా తీసుకొని ప్రచారం చేసుకున్నా ఆశ్చర్యం లేదు.

ట్రిబ్యునళ్లతోనే పరిష్కారం

సారంపల్లి మల్లారెడ్డి, సాగునీటి రంగ నిపుణులు

బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ సాగునీటి సమస్యలు పరిష్కరించాలి. కృష్ణా, గోదావరి నదుల్లో తెలంగాణ రాష్ట్ర నీటి వాటాల లెక్కలు తేల్చాలి. కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీతోపాటు అపెక్స్ కౌన్సిల్ సమన్వయంతో ముందుకుపోవాలి. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తూ, సమస్యల పరిష్కారం దిశగా సరైన నిర్ణయాలు తీసుకోవాలి.

23న క్యాబినెట్‌లో చర్చ

బనకచర్ల అంశంపై ఈనెల 23వ తేదీ జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చిస్తామని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య వివాదాలను కోరుకోవట్లేదని ఢిల్లీలో చెప్పారు. చర్చల కోసం ఏపీ సీఎం చంద్రబాబునాయుడిని ఆహ్వానిస్తాననీ, దానిపై బీఆర్ఎస్ చేసే రాజకీయ కువిమర్శలకు భయపడేది లేదని తేల్చిచెప్పారు.

ఇదీ సమస్య

పోలవరం నుంచి వరద నీరు వృధాగా సముద్రంలో కలుస్తున్నందున ఆ నీటిని రూ.81,900 కోట్ల అంచనా వ్యయంతో కృష్ణానదికి మళ్లించి, అక్కడి నుంచి 200 టీఎమ్‌సీల నీటిని మూడు భాగాలుగా 417 కిలోమీటర్ల దూరంలో నంద్యాల జిల్లాలోని బనకచర్ల ద్వారా పెన్నా బేసిన్‌కు తరలించాలనేది ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదన. దీనికే గోదావరి–బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ అని పేరు పెట్టారు.

అభ్యంతరం

ఎగువ రాష్ట్రం తెలంగాణను సంప్రదించకుండా, చంద్రబాబు సర్కార్ బనకచర్లపై డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టు (డీపీఆర్) తయారు చేసి, అనుమతుల కోసం కేంద్రప్రభుత్వం చుట్టూ తిరగడంతో అగ్గి రాజుకుంది. అసలు నదీజలాల్లో తెలంగాణ రాష్ట్ర వాటాలే నిర్ధారణ కానప్పుడు, వరద జలాలను ఎలా లెక్కిస్తారనే దానితో వివాదం ఏర్పడింది.

రాజకీయ ఆరోపణలు

దీనిపై బీఆర్ఎస్ పార్టీ అధికార కాంగ్రెస్‌పై తీవ్ర ఆరోపణలే చేసింది. ఏపీకి దాసోహం అంటున్నారంటూ ప్రాంతీయవాదాన్ని మరోసారి రెచ్చగొట్టేలా ఆపార్టీ నేతలు ప్రకటనలు చేశారు. దీనితో సమస్య తీవ్రతను గుర్తించిన సీఎం రేవంత్‌రెడ్డి మందీ మార్బలంతో ఢిల్లీ వెళ్లి కేంద్ర జలశక్తి మంత్రిని కలిసి బనకచర్లను అడ్డుకోండని విజ్ఞప్తి చేశారు.

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి



ముషీరాబాద్ :అమృత్ తెలంగాణ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సి.రాజేందర్ అధ్యక్షతన శనివారం ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ శాఖల్లో లక్షలాది మంది ఉద్యోగులు 20–25 సంవత్సరాల నుంచి పని చేస్తున్నా ఉద్యోగ భద్రత, సరైన వేతనాలు లేవన్నారు. వారిని పర్మినెంట్ చేయడం లేదన్నారు. పైగా నెల నెలా సక్రమంగా వేతనాలు చెల్లించడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఐకార్ పరిశోధన సంస్థలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలను రూ.10 వేల నుంచి రూ.25 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. వీరు 20–25 ఏండ్ల నుంచి పనిచేస్తున్నారని, దశల వారీగా రెగ్యులరైజ్ చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వంలో వివిధ శాఖల్లో 2 లక్షలా 50 వేల మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఏండ్ల తరబడి పని చేస్తున్నా తక్కువ వేతనాలు ఉన్నాయనీ, అవి కూడా సక్రమంగా చెల్లించడం లేదని అన్నారు. వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని చెప్పినా.. అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 240 రోజులు రెగ్యులర్‌గా పనిచేసిన వారిని పర్మినెంట్ చేయాలని రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల కేసుల్లో సుప్రీంకోర్టు తీర్పులు చెప్పిందని గుర్తు చేశారు. కానీ, తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం లేదన్నారు. పక్క రాష్ట్రాలైన కర్నాటక, తమిళనాడు, కేరళ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, పంజాబ్ రాష్ట్రాలు కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేశాయని చెప్పారు. ఈ ధర్నాలో బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు అనంతయ్య, విద్యార్థి సంఘం కన్వీనర్ మోదీ రాందేవ్, బాలస్వామి, రాజు నేత పాల్గొన్నారు.

# యోగాతో శాంతి స్థిరత్వం

విశాఖ: అమృత్ తెలంగాణ: యోగాతో శాంతి స్థిరత్వాన్ని సాధించవచ్చని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా శనివారం విశాఖలో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానికి ఏపీ సీఎం చంద్రబాబు జ్ఞాపికను బహూకరించారు. అనంతరం ప్రధాని మోడీ ప్రసంగిస్తూ.. ''అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు. యోగా ప్రపంచ దేశాలను ఏకం చేసింది. యోగా దినోత్సవ ప్రతిపాదనకు 175 దేశాలు మద్దతిచ్చాయి. ఈ 175 దేశాల్లో యోగా చేయడం సాధా రణ విషయం కాదు. యోగా అనేది మానవతను పెంచే సామూహిక ప్రక్రియ. గత పదేండ్లలో కోట్ల మంది జీవితాల్లో యోగా వెలుగులు నింపింది. గ్రామగ్రామాల్లో యువకులు దీన్ని అనుసరిస్తు న్నారు. యోగాకు వయసుతో పనిలేదు.. యోగాకు హద్దులు లేవు" అని మోడీ అన్నారు.



"ప్రకృతి సౌందర్యానికి, ప్రగతికి చిరునామా విశాఖపట్నం. ప్రకృతిలో మనిషి భాగస్వామి అని యోగా గుర్తు చేస్తుంది. యోగాతో వ్యక్తిగత క్రమశిక్షణ అలవడుతుంది. యోగా ద్వారా నేను అన్న భావన మనంగా మారుతుంది. మనం అన్న భావన మానవత్వాన్ని పెంచుతుంది. ప్రపంచంలో అశాంతి, అస్థిరత పెరుగుతున్నాయి. యోగా వల్ల శాంతి స్థిరత్వం సాధించవచ్చు" అని ప్రధాని పేర్కొన్నారు. నెలన్నర రోజుల్లో యోగాంధ్రను విజయ వంతం చేయడంలో ఏపీ మంత్రి లోకేశ్ పాత్ర కీలకమైందని.. కొత్త కార్యక్రమాల రూపకల్పనలో ఆయన చొరవ ప్రశంసనీయమని మోడీ కొనియాడారు.

విశాఖ వేడుకల్లో పాల్గొనడం అద్భుతం

"యోగా కేవలం వ్యాయామం కాదు.. అదొక జీవన విధానం. ఈ ఏడాది విశాఖలో యోగ దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం అద్భుతం" అని మోడీ ఎక్స్‌లో పేర్కొన్నారు.

# అబద్ధాల ముఖ్యమంత్రి : హరీశ్‌రావు

జిన్నారం : అమృత్ తెలంగాణ: అబద్ధాల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని, ఆయన ఎనుముల రేవంత్‌రెడ్డి కాదు.. కోతల రేవంత్ రెడ్డి అంటూ సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గ రైతులకు రైతు భరోసా ఇవ్వాలంటూ బీఆర్ఎస్ ఇన్‌చార్జి ఆదర్శ్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం జిన్నారం మండల కేంద్రంలో మహాధర్నా నిర్వహించారు. ధర్నాలో హరీశ్‌రావ్‌తోపాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, వాకిటి సునీతా లక్ష్మారెడ్డి, మాణిక్‌రావు, ఎమ్మెల్సీ యాదవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ..పటాన్‌చెరు నియోజ కవర్గ పరిధిలోని నాలుగు మండలాల రైతులకు వెంటనే రైతు భరోసా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల రైతాంగానికి రైతు భరోసా కోత ఎదురవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. 22 వేల మంది ఔటర్ రింగ్ రోడ్ రైతాంగానికి భరోసాగా భారీ స్థాయిలో వంటావార్పు కార్యక్రమాలతో పోరాటం

చేస్తామన్నారు. రైతు భరోసా అందకుంటే త్వరలో కలెక్టరేట్‌ను ముట్టడిద్దామంటూ రైతాంగానికి పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు అరచేతిలో వైకుంఠం చందంగా మారిందన్నారు. రుణమాఫీ పేరుతో రైతులను నిండా ముంచిందన్నారు. లక్ష మందికి పింఛన్లు కోత పెట్టిందన్నారు. రైతుబంధు నేడు నాట్లకు కాదు ఓట్లకు అన్న చందంగా మారిందని విమర్శించారు. రాష్ట్రంలో కేడీల, బేడీల రాజ్యంగా మారిందని ఎద్దేవా చేశారు. హైడ్రా పేరుతో రాష్ట్రంలో జరిగిన మంచి పని ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. నేను పొడవు ఉన్నా, నాకు జ్వరం వచ్చినా సీఎంకు ఏడుపేనని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్టు దుర్మార్గమైందని, నాన్ బెయిలబుల్ కేసులు హేయనీయమని హరీశ్‌రావు అన్నారు. ఈ మహాధర్నాలో డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివకుమార్, మఠం బిక్షపతి, నాయకులు కొలను బాల్‌రెడ్డి, చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, జిన్నారం వెంకటేశంగౌడ్, రాజేష్‌గౌడ్, కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్,




తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, తెల్లాపూర్ మాజీ వైస్ చైర్మెన్ రాములు గౌడ్, సీనియర్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా నిధులు జమ చేయాలి

పటాన్‌చెరు నియోజకవర్గంలోని రామచంద్రపురం, జిన్నారం, పటాన్‌చెరు, అమీన్పూర్ మండలాల్లో సుమారు 42,302 ఎకరాల భూమికి సంబంధించి 27,120 మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేయాలని కోరుతూ స్థానిక రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేశారు. రైతు భరోసా అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోయారు.

రప్పా.. రప్పా..3.0.. ప్లకార్డులు

ఎమ్మెల్యే హరీశ్‌రావు పాల్గొన్న ఈ మహాధర్నాలో "రప్పా.. రప్పా.." అనే నినాదంతో ప్లకార్డులు వెలిశాయి.. ఈ పదంతో ఏపీలో దుమారం రేగుతుండగా.. అది తెలంగాణకు పాకడం, హరీశ్ పాల్గొన్న ధర్నాలో చోటు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది.

# ప్రపంచ దేశాలను యోగా ఏకం చేసింది: ప్రధాని మోడీ



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంసందర్భంగావిశాఖలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగా డే పోస్టల్ స్టాంప్ ను మోడీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. మోడీమాట్లాడుతూ.అందరికీఅంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ దేశాలను యోగా ఏకం చేసిందని, యోగా దినోత్సవ ప్రతిపాదనకు 175 దేశాలు మద్దతిచ్చాయని పేర్కొన్నారు. 175 దేశాల్లో యోగా చేయడం సాధారణ విషయం కాదని, యోగా అనేది మానవతను పెంచే సామూహిక ప్రక్రియ అని వివరించారు. వన్‌ఎర్త్.. ఎన్ హెల్త్ థీమ్‌తో ఈసారియోగా దినోత్సవాన్ని నిర్వహించామని తెలిపారు. యోగాకు వయసుతో పనిలేదని.. యోగాకు హద్దులు లేవని మోడీఅన్నారు.ఏపీసిఎంచంద్రబాబు మాట్లాడుతూ యోగాదినోత్సవంరోజువిశాఖలోరికార్డు సృష్టించబోతు న్నామని తెలిపారు. యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో1.44లక్షల మంది యోగా శిక్షకులు నమోదు చేసుకోగా,శుక్రవారం 22 వేల మంది గిరిజన విద్యార్థులు సూర్య నమస్కారాలతో గిన్నిస్ రికార్డు సాధించారని వెల్లడించారు.

# విద్యుత్ రంగంలో తెలంగాణ దేశానికి దిక్సూచి కావాలి: డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: విద్యుత్ రంగంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి దిక్సూచిగా నిలవాలని, ఇ0దుకు రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళికలతో ముందుకు వెళుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన ప్రజాభవన్లో విద్యుత్ ఉద్యోగులకు డి ఎ ప్రకటించి ప్రసంగించారు.ఉద్యోగుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయం ఇందులో భాగంగా విద్యుత్ ఉద్యోగులు, పెన్షనర్లకు 1.944 శాతానికి నీ పెంచి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గొప్ప మనసుతో తీసుకున్న నిర్ణయం ఫలితంగా రాష్ట్రంలోని 71,417 ఇది ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ పెంచిన డిఎ విద్యుత్ ఉద్యోగులు, పెన్షనర్ల తోపాటు ఆర్టిజన్స్ కు వర్తిస్తుందని అన్నారు. గతంలో 14.074% గా ఉన్న ను 16.018% శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. పెంచిన డిఎ ఈ సంవత్సరం జనవరి నుంచి అమల్లోకి వస్తుందని తెలిపారు. పెంచిన డీఎతో విద్యుత్ సంస్థపై ప్రతి నెల 11.193 కోట్ల రూపాయల భారం పడుతుందని తెలిపారు. అయినా ఉద్యోగుల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం అన్నారు.మనిషి జీవించడానికి గాలి ఎంత అవసరమో పోటీ ప్రపంచంలో ప్రతి ఉత్పత్తికి విద్యుత్తు అనివార్యం అయ్యింది అన్నారు. గత ప్రభుత్వ కాలంలో 2023 మార్చిలో 15 వేల మెగావాట్ల పీక్ డిమాండ్ రాగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2025 మార్చిలో 17,162 మెగావాట్ల పీక్ డిమాండ్ వచ్చింది, గత ప్రభుత్వ కాలంతో పోలిస్తే అదనంగా 2000 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ వచ్చింది. అయినప్పటికీ ప్రభుత్వం, విద్యుత్ ఉద్యోగులు ఓ కుటుంబం మాదిరిగా శ్రమించి విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా, నాణ్యమైన విద్యుత్ సరఫరాను చేశామని తెలిపారు. రాబోయే రోజుల్లో విద్యుత్ డిమాండ్ తీవ్రంగా పెరగనుంది

# వాడేకార్ లక్ష్మణ్‌కు జిల్లా న్యాయమూర్తి చేతుల మీదుగా ప్రశంసా పతకం...

## రక్తదానంలో ముందుంటూ ఎందరినో ఆదుకున్న మానవత వాది....

## ముధోల్ నియోజకవర్గం లో రక్త దానంలో ఆదర్శంగా నిలుస్తున్న వాడేకర్


CERTIFICATE OF APPRECIATION


We are Please to appreciate the noble gesture of Mr./ Miss. VADEKAR LAXMAN PENTAJI for his/her ourstanding service rendered in the voluntary Blood Donation Camp organized by District Legal Services Authority, Nirmal on 21st Day of June, 2025 at Court Complex, Bhainsa, Dist. Nirmal.

This unique and noble gesture of you, towards the humanity is commendable.

We hope that you will continue these services regularly in future.

Secretary, District Legal Services Authority, Nirmal.

Chairman Cum Prl. Dist. & Sessions Judge, District Legal Services Authority, Nirmal.



**బైంసా జడ్జి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకుంటున్న వాడేఖర్ లక్ష్మణ్,**

నిర్మల్ జిల్లా బైంసా, జూన్ 21: అమృత్ తెలంగాణ బైంసా పట్టణంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆత్మీయ సేవే నిజమైన జీవితం అనే నినాదంతో అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ, ఇప్పటివరకు 21 సార్లు రక్తదానం చేసిన ఆనందిత ఫౌండేషన్ ఛైర్మన్ శ్రీ వాడేకార్ లక్ష్మణ్ కు విశిష్ట గౌరవం లభించింది. ఈ సందర్భంగా బైంసా కోర్టులో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా సెషన్ కోర్టు న్యాయమూర్తి శ్రీమతి శ్రీవాణి వారి సేవలను గుర్తించి "ఉత్తమ ప్రశంసా పతకాన్ని" అందజేశారు. ఈ కార్యక్రమంలో బైంసా న్యాయమూర్తి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సి. శంకర్, డా. కాశినాథ్ (సూపరింటెండెంట్, ఏరియా ఆసుపత్రి బైంసా), డా. దామోదర్ రెడ్డి, ఏఎస్పీ అవినాష్ కుమార్ (ఐపీఎస్, బైంసా), పట్టణ సీఐ గోపినాథ్, ప్రముఖ అడ్వొకేట్లు, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు. సామాజిక బాధ్యతతో నిండి, ఎన్నో విద్యా, సేవా కార్యక్రమాల ద్వారా యువతకు మార్గనిర్దేశకుడిగా నిలుస్తున్న వాడేకార్ లక్ష్మణ్, ఈ గౌరవం భవిష్యత్ సేవాకార్యక్రమాలకు మరింత ప్రేరణనిచ్చేలా ఉందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి శ్రీవాణి మాట్లాడుతూ, "సామాజిక సేవలతో పాటు రక్తదానం వంటి మహత్తర కార్యక్రమాల్లో యువత ముందుకు రావాలి. వాడేకార్ లక్ష్మణ్, అందుకు ప్రేరణ" అని ఆమె కొనియాడారు.

# రక్తదానంలో మానవత్వం చాటిన వాడేకార్ లక్ష్మణ్,



**రక్తదానం చేస్తున్న వాడే కార్ లక్ష్మణ్**

నిర్మల్ జిల్లా బైంసా జూన్ 21 అమృత్ తెలంగాణ న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బైంసా లో ఘనంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఆనందిత ఫౌండేషన్ చైర్మన్ వాడేకార్ లక్ష్మణ్, 21వ సారి రక్తదానం చేసి మానవత్వానికి ప్రతిరూపంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి శ్రీవాణి, బైంసా జడ్జి, పట్టణ సీఐ గోపినాథ్, సి. శంకర్, జీ. శంకర్, డా. కాశినాథ్, డా. ముత్యం రెడ్డి, డా. రామకృష్ణ గౌడ్ తదితర ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. రక్తదానం చేయడం ద్వారా జీవితం బతికించే దాతల అవసరాన్ని గుర్తుచేసే విధంగా ఈ శిబిరం ఆదర్శంగా నిలిచింది. వాడేకార్ లక్ష్మణ్, తరచూ రక్తదాన కార్యక్రమాల్లో పాల్గొంటూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

# తెలంగాణ రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్ కలిసిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కలసిన శ్రీకాంత్ రెడ్డి**

అమృత్ తెలంగాణ హైదరాబాద్ న్యూస్ : డా బిఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం లో రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ ,దివ్యంగుల సంక్షేమ శాఖల మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి

# ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్దిదారులకు అందేల తన వంతు కృషి ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : శనివారం మావల రైతు వేదికలో 37 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. దీనికి ఎమ్మెల్యే ముఖ్య అథితిగా హాజరై లబ్దిదారులకు చెక్కులను అందిస్తు వివరాలను తెలుసుకున్నారు. ప్రభుత్వాలు ఎవైన పేదల సంక్షేమమం కోసమే పని చేస్తాయన్నారు. ప్రభుత్వ పథకాలను పొందడానికి దళారులను నమ్మవద్దని సూచించారు. కార్యక్రమంలో మావల మండల MRO అధికారులు బిజెపి నాయకులు ఉష్కం రఘుపతి. రవి రెడ్డి సతీష్ దశరథ్ సూర్య నాందేవ్ తదితరులు ఉన్నారు

# కొత్తూరి లక్ష్మణ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : నేరడిగొండ పట్టణ కేంద్రంలోని ఆడే గజేందర్ క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షుడు కొత్తూరి లక్ష్మణ్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం


## హ.. ఎంపీ ,ఎమ్మెల్యే




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్: యోగ తో సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చుని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గేడం నగేష్, శాసనసభ్యులు పాయల్ శంకర్, జాయింట్ కలెక్టర్ శ్యామల దేవి లు అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఆదిలాబాద్ పట్టణంలోని రెవెన్యూ గెస్ట్ హౌస్ లో ప్రపంచ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ యోగా అనేది ప్రస్తుత సమాజంలో శరీరానికి ఎంతో అవసరమన్నారు. యోగ ఆసనాలు చేయడం వల్ల మానసిక ఉల్లాసాన్ని పొందడంతో పాటు పలు రకాల వ్యాధులు నయం కావడం వ్యాధులు దరి చేరకుండా ఉంటాయని తెలిపారు. ప్రతిరోజు మనం ఒక గంట పాటు యోగ ఆసనాలను వేయాలని తెలిపారు. యోగ ఆసనాలు వేయడం వల్ల అనేక రకాల జబ్బులను తగ్గించుకోవచ్చని తెలిపారు. ప్రస్తుత సమాజంలో పని ఒత్తిడి వల్ల అనేక రకాల వ్యాధులు వస్తున్నాయని అంతేకాకుండా మనకు చాలా మానసికంగా ఇబ్బంది పడుతున్నారని వీటిని ఎదుర్కొనేందుకు ప్రత్యేక ఆయుధం ఒక యోగాన్ని అని తెలిపారు. పూర్వీకులు మనకు అందించిన ఈ యోగాను మనం చేయడం వల్ల ఎన్నో రకాల లాభాలు పొందవచ్చు అని తెలిపారు. ప్రస్తుతం యోగాను ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో చేస్తున్నారని ఇది మన భారతదేశానికి ఎంతో గర్వించదగ్గ విషయమై తెలిపారు.

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ కి...మైక్రో బయాలజీ ఎండి పట్టా..

- చదువుకు వయసుతో పనిలేదు
- అందరికీ ఆదర్శం డాక్టర్ హరీష్ రాజ్
- పట్టుదలతో చదివితే సాధించనిది లేదు
- పట్టుదల ఉంటే దేన్నైనా సాధించవచ్చు
- ఇటు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ
- అధికారిగా విధులు నిర్వహిస్తూనే
- అటు ఎండి మైక్రో బయాలజీ పూర్తి
- వైద్యశాస్త్రంలోని మొదటిసారి



అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా ప్రతినిధి : మంచిర్యాల్: మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ ఇటీవల మైక్రాబయోలోజిలో ఎండి పట్టా పొందారు. వైద్యశాస్త్రంలోనే మొట్టమొదటిసారిగా అటు ఉ ద్యోగం ఇటు పట్టా పొందడం అనేది హరీష్ రాజ్ సాధించిన ఘన విజయం. హరీష్ రాజ్ ఇప్పటివరకు పలు జిల్లాలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిగా పనిచేశారు. మంచిర్యాల జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ తల్లిదండ్రులు: తల్లి దివంగత. మంగమ్మ,తండ్రి: దివంగత అమర్ సింగ్ భార్యబీ పద్మ, గృహిణి పిల్లలు. డాక్టర్ మౌనిక కుమార్తె, వైద్యాధికారి. ?వీరన్న అల్లుడు బ్యాంకు అధికారి విహాన్ అగస్టిన్ మనవడు 3 సంవత్సరాలు ఉన్నారు. ?వికాస్ రాజ్ కొడుకు, సాఫ్ట్‌వేర్ వేర్ పూజ కోడలు.ఆనందం మనవడు 8 నెలలు ఉన్నారు. ?డాక్టర్ ప్రేమ్ రాజ్ కొడుకు, ఆర్‌బిఐ గ్రేడ్ బి ఆఫీసర్ ,దీపిక కోడలు సామ్ మనవడు 8 నెలల వయస్సు లో కుటుంబ సభ్యులు ఉన్నారు.ఒకటి నుంచి మూడో తరగతి వరకు ఆయన సొంత గ్రామమైన మత్తుమ్ తాండాలో చదివారు నాలుగో తరగతి నుంచి పదవ తరగతి వరకు హనుమకొండ లోని ప్రైమరీ స్కూల్ మార్కెట్ లక్ష వరంగల్ లో పూర్తి చేశారు బిజేఆర్ లకడికాపూల్ ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. అంతేకాకుండా కేడీసీ కాలేజ్ హనుమకొండలో బీఎస్సీ పూర్తి చేశారు. 1985 సంవత్సరంలో కాకతీయ మెడికల్ కళాశాల వరంగల్ లో ఎంబిబిఎస్ పూర్తి చేశారు. దీనితోపాటు ఆయన ఉద్యోగం చేస్తూ వైద్యుడిగా పేద బడుగు బలహీనవర్గాల ప్రజలకు వైద్య సేవలు అందించారు 2012 నుంచి 2015 వరకు కాకతీయ మెడికల్ కాలేజ్ వరంగల్ లో ఎండి మైక్రో బయాలజీ చదవగా జూన్ 2025 లో మైక్రో బయాలజీలో పట్టా పొందారు. ఇప్పటివరకు ఎవరు సర్వీసులో కూడా కనివిని ఎరగని రీతిలో మంచిరాల జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ పట్టా తీసుకోవడం చరిత్రలో మొదటిసారి. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ ఆరోగ్య జ్యోతి తో మాట్లాడుతూ ఎండి పట్టా పొందటం జరిగిందని చెప్పారు. పేద బడుగు బలహీనవర్గాల ప్రజలకు వైద్యసేవలందించాలనే ఉ ద్దేశంతో పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆయా ఆస్పత్రిలో వైద్యునిగా ఎన్నో రకాల సేవలు అందించినట్టు ఆయన వివరించారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిక కూడా అనేక రకాల వైద్య సేవలు అందించడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందించేందుకు తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. (ఎండి మైక్రో బయాలజీ)లో పట్టా పొందటం ఎంతో సంతోషకరంగా ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# మా ఊరికి ప్రయివేటు స్కూల్ బస్సులు రావొద్దు




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం ఊశన్నపల్లిలో శుక్రవారం ప్రయివేటు స్కూళ్ల బస్సులను గ్రామస్తులు అడ్డుకున్నారు. ఉదయం స్కూల్ బస్సులు వచ్చే సమయానికి గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద గుమికూడిన కొందురు గ్రామస్తులు.. బస్సులు ఎక్కుతున్న పిల్లలను దించివేశారు. దీంతో గ్రామస్తులంతా అక్కడికి చేరుకున్నారు. పాఠశాల హెచ్‌ఎం ఈర్ల సమ్మయ్య ఈ మిషుయాన్ని ఎంఈఓ మహేశ్‌కు తెలపటంతో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని ప్రైవేటు స్కూళ్లుకు వెళు న్న పిల్లల తల్లిదండ్రులతో ఆయన మాట్లాడారు. పిల్లలను ప్రభుత్వ బడికి పంపించాలని కోరారు. అనుమతులు లేకుండా పిల్లలను తరలిస్తున్న వ్యాన్ల డ్రైవర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఊశన్నపల్లి పాఠశాల ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ, విద్యార్థులను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని, కలెక్టర్ చేతుల మీదుగా 'బెస్ట్ స్కూల్''ఛాంపియన్ స్కూల్'అవార్డులు పొందారని ఎంఈఓ గుర్తు చేశారు.

# ఆదివాసీల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ఈరోజు అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ ప్రెస్ మీట్ ఏర్పాటుచేసి ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్ మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారు

తేదీ,10,01,2025, శుక్రవారం రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం హైదరాబాదులో ధనసరి సీతక్క గారు సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గారు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ పటేల్ గారు ఐటిడి పిఓ కుశుబు గుప్తా గారు ఉట్నూర్ మరియు గోండ్వానా పంచాయతీ రాయి సెంటర్ ఆదివాసి ఉద్యోగ ఉపాధ్యాయ ప్రజా సంఘల ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమైయ్యారూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రాంతములోని ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎ. రేవంత్ రెడ్డి గారు అధికారులకు వెంటనే ఆదేశించారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల ప్రతినిధులతో దాదాపు రెండు గంటలు పైగా సుదీర్ఘంగా చర్చించి ముఖ్యమంత్రి గారు అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది కానీ ఇప్పటివరకు ఎటువంటి సమస్యలు పరిష్కారం కాలేదు విద్య, వైద్యం ఉద్యోగావకాశాలు, రోడ్లు, రవాణా, సాగు, తాగునీరూ వంటి పలు అంశాలు, జీవో నెంబర్ 3 పునర్ధరణ ఏజెన్సీ ప్రాంతాల్లో జీవో నెంబర్ 317, రద్దు ఆదివాసి నిరుద్యోగ యువత కోసం స్పెషల్ డిఎస్సి ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న ఆదివాసీలకు ఇంటి పట్టాలు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలనీ ఆదివాసులు సాగు చేస్తున్న పోడు భూములకు రీ సర్వే చేసి హక్కు పత్రాలు జారీచేయాలని మరియు తదితర సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం ముఖ్యమంత్రి గారికి విన్నవించారు. ఆదివాసీల కోసం ఇప్పటికే చేపట్టిన పలు విషయాలను ప్రస్తావిస్తూ వారు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలిచ్చారు.

కొమురం భీమ్ జయంతి, వర్ధంతిలను అధికారిక ఉత్సవంగా నిర్వహించాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. అలాగే పలు అంశాలపై అధికారులకు సూచనలిచ్చారు. ఐటీడీఏ ప్రాంతాలకు జనాభా ప్రాతిపదికన ప్రత్యేక కోటాలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపునకు చర్యలు తీసుకోవాలి.

స్పెషల్ డ్రైవ్ కింద ఇందిర జలప్రభ ద్వారా ఉచితంగా బోర్లు వేసేందుకు చర్యలు చేపట్టాలి. ఆదివాసీ రైతుల వ్యవసాయ బోర్లకు సోలార్ పంపుసెట్లు ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకోవాలి. ఆదివాసీ గూడాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి.

ఇంద్రవెల్లి అమరుల స్తూపాన్ని స్మృతి వనంగా మార్చాలని, అమరుల కుటుంబాలకు ఇండ్లు మంజూరు చేయడం వంటి చర్యలు ఇప్పటికే తీసుకున్నాం. రాజకీయంగానూ ఆదివాసీలకు న్యాయం చేస్తూ ముందుకు వెళుతున్నాం. అలాగే ఆదివాసీలు విద్య, ఉద్యోగ, ఆర్థిక అభివృద్ధికి చర్యలు చేపడుతున్నాం.

ఆదివాసీల మాతృ భాషలో విద్యను అందించడం, గోండు భాషలో ప్రాథమిక విద్యను అందించే అంశంపై అధ్యయనం చేసి నివేదిక అందించాలి. ఆదివాసీల కోసం ప్రత్యేకంగా స్టడీ సర్కిల్, మౌలిక సదుపాయాలను వెంటనే మంజూరు చేస్తున్నాం.

విదేశాల్లో చదువుకునే ఆదివాసీ విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్ షిప్పులకు సంబంధించి పెండింగ్ బిల్స్ క్లియర్ చేయాలి. ఇప్పటికే మంజూరైన బీఈడీ కళాశాలకు టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలి.

ఆదివాసీ రాయి సెంటర్లకు భవనాలు నిర్మించేందుకు అధ్యయనం చేసి నివేదిక తయారు అందించాలి. కేస్లాపూర్ జాతరకు నిధులు మంజూరుకు చర్యలు తీసుకోవాలి. ఆదివాసులు సాగు చేస్తున్న పోడు భూములకు రీ సర్వే చేసి హాక్కు పత్రాలు జారీ చేయాలి ఆదివాసి ఉద్యమాల్లో ఆదివాసీలపై పెట్టిన కేసులు తొలగించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలనీ రాష్ట్ర ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు కానీ ఇప్పటివరకు పైన తెలిపిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఉన్నత అధికారులకు ఆదివాసి పెద్దల ముందే ఆదేశాలు జారీ చేశారు

కానీ ఐదు నెలలు గడిచిపోయినప్పటికీ నేటికి ఆదివాసులకు చేసిన వాగ్దానాలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి గారు మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి మీరు చేసిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ తరఫున డిమాండ్ చేస్తున్నాం

గోడం గణేష్ తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వేట్టి మనోజ్ తుడుందేబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడప సోనేరావు కోలాం సేవా సంఘం వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు గోడం రేణుక మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఉయిక ఇంద్ర మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు సలాం వరుణ్ ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేశ్రం పరమేశ్వర్ ADCC డైరెక్టర్

అశోక్

ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు

కంర రాజు

కుమురం సూరూ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు

గేడం విష్ణు

ఆదివాసీ యువజన సంఘం జిల్లా నాయకులు

గేడం శివా

ఆదివాసి జిల్లా నాయకులు

వేడ్మ ముకుంద్

మవల మండల అధ్యక్షులు

తోడసం ప్రకాష్

మండల నాయకులు

పుష్పక నాగవరావ్

పేందూరు రామచందర్

చక్రం సోము

మరియు తదితరులు పాల్గొన్నారు

# క్లోరోహైడ్రేడ్ భారీగా పట్టివేత..

## 425 కేజీలకు క్లోరోహైడ్రేడ్ స్వాధీనం.
## కేజీ ఆల్ఫా జోలం సీజ్.
## రెండు కార్లను ఐదుగురు వ్యక్తులను అరెస్ట్.







అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : ఈత చెట్లు ఒట్టి మొద్దులయ్యాయి.. ఈత కల్లు బంగారం అయ్యింది.. మందు కలిపిన కల్లు తాగిన కళ్ళకు నిండుశులయ్యాయి అన్నట్లుగా.. నేడు కల్లు మండువాల్లోనూ కళ్ళు దుకాణాల్లో కల్తీకల్లు రాజ్యమేలుతుంది. తాడి ఈత చెట్లు ఎక్కడం.. గీయడం.. లాంటి మరిచిన గౌడ్ అన్నలు అల్ఫా జోలం, క్లోరోహైడ్రేడ్ లాంటి విష పదార్థాలతో కల్తీకల్లును తయారుచేసి అమ్మకాలు జరుపుతూ ప్రజల ప్రాణాలతో జలగాటమాడుతున్నారు. కల్తీ కల్లు తయారుకు వినియోగించే క్లోరోహైడ్రేడ్ తయారీ యూనిట్ ను శనివారం ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్, ఎక్సైజ్ సిబ్బంది కలిసి తయారీ యూనిట్ ని పట్టుకున్నారు. ఈ యూనిట్లో తయారైన 425 కేజీల క్లోరోహైడ్రేడ్ ను స్వాధీనం చేసుకున్నారు. మరో అడుగు ముందుకు వేసినఈ ప్రత్యేక టీములు వారి వద్ద గుప్తంగా దాచిపెట్టిన రూ. 10 లక్షల విలువ చేసే ఒక కేజీ ఆల్ఫా జోలమును రెండు కార్లను నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి తమ సత్తా చాటుకున్నారు.

వివరాల్లోకి వెళ్తే..

నిర్మల్ టు బైంసా రహదారిలో చిట్యాల ప్రాంతంలో ఒక మారుమూల ప్రాంతంగా ఉన్నటువంటి వ్యవసాయ క్షేత్రంలో నిర్మాణం చేపట్టిన గృహంలో క్లోరోహైడ్రేడ్ తయారి యూనిట్ ను ఏర్పాటు చేశారు. బుర్ర రమేష్ గౌడ్, రామా గౌడ్ లనే ఇద్దరు వ్యక్తులు కలిసి ఈ యూనిట్ ని ఏర్పాటు చేశారు. ఈ యూనిట్ తయారీ వద్ద శ్రీనివాస్ గౌడ్,రాజశేఖర్ గౌడ్, రాజు గౌడ్ అనే ముగ్గురిని వ్యక్తులు కూడా అక్కడే ఉండి తయారీని పర్యవేక్షిస్తున్నారు. ముంబైలోని భీమండి ప్రాంతంలో క్లోరో అనే ద్రవపదార్థాన్ని తీసుకువచ్చి 50 లీటర్లకు తొమ్మిది లీటర్ల నీరును కలిపి డ్రంబుల్లో పోసి గుంతలు తవ్వి చుట్టూ ఐస్ గడ్డలను ఏర్పాటు చేసి సుమారు పది రోజులపాటు అనంతరం గడ్డ కట్టిన తర్వాత దాన్ని క్లోరోహైడ్రేడ్ గా తయారుచేసి కల్తీ కళ్ళు విక్రయానికి వినియోగిస్తున్నట్లు నిందితులు విచారణలో అంగీకరించారు. నలుగురు వ్యక్తులతో పాటు ఐదు సెల్ ఫోన్ లను 17 క్లోరోహైడ్రేడ్ బ్యాగులను కేజీ ఆల్ఫాజోలం ను, రెండు కార్లను స్వాధీనం చేసుకొని నలుగురుని అరెస్ట్ చేసినట్లు ఎస్ టి ఎఫ్ బి టీం లీడర్ ప్రదీప్ రావు తెలిపారు. ఈ దాడిలో టీజీ న్యాబ్ నుంచి రూపేష్ ఐపిఎస్,సిఐ రమేష్, పూర్ణేశ్వర్ ,నిర్మల్ సిఐ రంగస్వామి ఎస్ టి ఎఫ్ బి టీం ఎస్సై బాలరాజు నితిన్ కౌశిక్ లతో పాటు పాలూరు సిబ్బంది ఈ దాడిలో పాల్గొన్నారు. పట్టుకున్న 425 కేజీల క్లోరోహైడ్రేడ్ విలువ రూ. 10 లక్షలు, రూ. 10 లక్షల విలువ చేసే ఆల్ఫా జోలం 15 లక్షల విలువ చేసే రెండు కార్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్టిఎఫ్ పోలీసులు పేర్కొన్నారు. కల్తీ కళ్ళు తయారీలో వినియోగించే క్లోరోహైడ్రేడ్ యూనిట్ ని పట్టుకున్నందుకు అండ్ ఫోర్స్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం అభినందించారు.

# యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలి. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : జిల్లా ప్రజలందరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పట్టణంలోని దివ్య గార్డెన్ లో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ జూమ్ ద్వారా పాల్గొని మాట్లాడారు. ప్రతి రోజు కనీసం 45 నిమిషాలు యోగా చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగవుతుందన్నారు. యోగ సాధన ద్వారా అనేక ఆరోగ్య సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని చెప్పారు. కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభం చేశారు. అనంతరం యోగా ప్రదర్శనలతోపాటు విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. శిశుమందిర్ విద్యార్థి రామ్ కుమార్ మ్యాన్ కోడ్ ప్రక్రియ ద్వారా కళ్లకు గంతలు కట్టుకొని వస్తువులను గుర్తించిన విధానం విశేషంగా ప్రశంసలు అందుకుంది. కఠోర సాధనతో ఇలా సాధ్యమవుతుందని యోగా శిక్షకులు తెలిపారు. రామ్ కుమార్‌ను అదనపు కలెక్టర్ శాలువాతో సన్మానించి బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, భారతదేశం ద్వారా యోగా విశ్వవ్యాప్తమైందని, అంతర్జాతీయ స్థాయిలో యోగా దినోత్సవాన్ని నిర్వహించడం దేశానికి గర్వకారణమన్నారు. యోగ సాధన శాంతిని, స్థిరతను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఓ జీవరత్నం, డిఈఓ పి. రామారావు, డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఎంహెచ్వో రాజేందర్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఆయుష్ అధికారులు నారాయణ రావు, సంధ్యారాణి, వెంకటేశ్వరులు, శ్రవణ్ కుమార్, పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, యోగా శిక్షకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో వనమహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.






అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వనమహోత్సవం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, కాలానుగుణ వ్యాధుల నివారణ తదితర అంశాలపై ఆయన సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వివిధ శాఖలకు సంబంధించి లక్ష్యం మేరకు మొక్కలు నాటేలా వెంటనే ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో ప్రత్యేకంగా స్థలాలను ఎంపిక చేసి, గుంతలు తవ్వించి సోమవారం లోగా మొక్కలు నాటేందుకు సిద్ధం చేయాలని, ప్రతి ఇంటికి ఆరు మొక్కల చొప్పున అందించాలని సూచించారు. ఎక్సైజ్ శాఖతో సమన్వయంగా ఈత మొక్కలు నాటాలని, నాశముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా జూన్ 23న విస్తృతంగా మొక్కలు నాటాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా కొనసాగుతుందని, రెండో దశలో 25 శాతం ఇండ్లకు మార్కౌట్ పూర్తయ్యిందన్నారు. మార్కౌట్ పూర్తైన వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. మండలాల వారీగా మార్కింగ్ వివరాలను సమీక్షించారు వానాకాలం నేపథ్యంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో జ్వరాలు, డెంగ్యూ వంటి వ్యాధుల వ్యాప్తి నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని కొనసాగించాలని, ఫాగింగ్, లార్వా నిర్మూలన చర్యలతో పాటు ఆసుపత్రుల్లో సరిపడా మందులు, కిట్లను అందుబాటులో ఉంచాలన్నారు. గతంలో ఎక్కువ కేసులు నమోదైన ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డీపీఓ శ్రీనివాస్, డీఎంహెచ్ఓ రాజేందర్, ఇన్‌చార్జ్ డీఆర్డీవో నాగవర్ధన్, సంక్షేమ శాఖల అధికారులు రాజేశ్వర్ గౌడ్, శ్రీనివాస్, మోహన్ సింగ్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కంసానిపల్లిలో రైతులకు స్ప్రింక్లర్ల పంపిణీ



ఉప్పునుంతల : అమృత్ తెలంగాణ: ఉప్పునుంతల మండలం కంసానిపల్లి గ్రామంలో శనివారం రైతులకు స్ప్రింక్లర్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి, అచ్చంపేట శాసనభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ రైతుల పక్షపాతిగా మరోసారి నిలిచారని ఈ సందర్భంగా ప్రజలు అభినందించారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం చూపుతున్న చిత్తశుద్ధి ఫలితంగా సకాలంలో రైతు రుణమాఫీ, రైతు భరోసాతో పాటు భూములకు అవసరమైన స్ప్రింక్లర్లను ప్రభుత్వం మంజూరు చేసి పంపిణీ చేయడం రైతుల్లో హర్షాతిరేకం నింపింది. “పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తూ, రైతు మిత్రంగా నిలిచిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు” అని లబ్ధిదారులు కొట్టే శ్రీను, శ్రీనివాసులు, కలమండల తిరుమలయ్య, కొట్టె హరీష్, వెల్టూరి శ్రీకాంత్, చిన్న నాగయ్య, కొట్టే సాయిబాబు, కర్నె లక్ష్మమ్మ, వెల్టూరి చంద్రకళ లాంటి అనేక మంది రైతులు స్ప్రింక్లర్లను అందుకొని ప్రభుత్వాన్ని ఆశీర్వదించారు. ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ ఆఫీసర్ చంద్రశేఖర్, జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ వెల్టూరి రేణయ్య, దేవస్థాన డైరెక్టర్ కట్ట శేఖర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు వేల్టూరి రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మొగిలి మహేష్, మాగాని భీమయ్య, కర్నే ఆంజనేయులు, వెల్టూరి కుర్మయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రెండు లారీలు ఢీ..భారీ అగ్నిప్రమాదం



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం, వేముల స్టేజి సమీపంలో అర్ధరాత్రి రెండు గంటల సమయంలో జాతీయ రహదారిపై భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వైపు వెళ్తున్న భారీ లోడుతో స్లో గా వెళ్తున్న ఆళ్ళగడ్డల లారీని, వెనుకనే స్పీడ్ గా వస్తున్న బండలలోడు లారీఢీ కొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ముందు వెళుతున్న లారీని బలంగా ఢీకొట్టడంతో ఒక్కసారిగా భారీ మంటలు వ్యాపించాయి. ఈ సంఘటనలో బండలలోడు లారీ ముందుగా అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అందులో ఉన్న డ్రైవర్ రాజశేఖర్, క్లీనర్ రామకృష్ణ ప్రాణాలతో బయటపడ్డారు. క్షతగాత్రులను విను వెంటనే హైవే అంబులెన్స్ లో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జాతీయ రహదారిపై ఒక్కసారిగా భారీ మంటలు వ్యాప్తి చెందడంతో హైవేపై వెళ్లే ప్రయాణికులకు ఏం జరిగిందో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ మంటలు సుమారు రెండు గంటల పాటు చెలరేగాయి. హుటాహుటిన రెండు ఫైర్ ఇంజన్లనును అక్కడికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని ఈ ప్రమాదం ఎలా జరిగిందో దర్యాప్తు చేపట్టారు.

# ఘనంగా యోగా దినోత్సవ కార్యక్రమం.

300 పోలీసు సిబ్బందితో హెడ్ క్వార్టర్స్ నందు యోగ నిర్వహణ.
యోగా వల్ల మానసిక శారీరక ప్రశాంతత లభిస్తుంది.
11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ.
హెడ్ క్వార్టర్స్ నందు సిబ్బందితో కలిసి యోగ నిర్వహించిన జిల్లా ఎస్పీ.
యువత చెడు వ్యసనాల బారిన పడకుండా వ్యాయామం యోగ నిర్వహిస్తూ సన్మార్గంలో పయనించాలి
ఈరోజు నుండి యోగాతో జిల్లాలో యాంటీ డ్రగ్ వీక్ ప్రారంభం.
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.





యోగ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ అఖిల్ మహాజన్


అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ప్రపంచ యోగా దినోత్సవ సందర్భంగా ఈరోజు పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు నిర్వహించిన యోగ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ పాల్గొని సిబ్బందితో కలిసి యోగ నిర్వహించారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు దాదాపు 300 మంది పోలీసు సిబ్బంది సామూహికంగా యోగ లో పాల్గొని యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ, యోగ అనే అద్భుతమైన శక్తిని కలిగి ఉందని, యోగాను ప్రపంచానికి పరిచయం చేసింది భారతదేశమే అని గుర్తు చేశారు. యువత చెడు మార్గాల వైపు పయనించకుండా వారి యవ్వన వయస్సులో సన్మార్గంలో పయనిస్తూ యోగా క్రీడలు వాటిలో ఉపయోగించుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు. అదేవిధంగా ఈరోజు నుండి జిల్లాలో మాదకద్రవ్యాల నిరోధక వారోత్సవాలను నిర్వహించనున్నట్లు ప్రజలు యువత పెద్ద ఎత్తున పాల్గొని యాంటీ డ్రగ్ వీక్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. యోగా వల్ల మానసిక శారీరక ప్రశాంతత లభిస్తుందని, సిబ్బంది అందరికీ 11 అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సిబ్బందికి తో మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా సరైన అవగాహన కల్పించాలని తెలిపారు. మాదకద్రవ్యాల వల్ల కుటుంబాలు నాశనం అవుతాయని తెలిపారు. ప్రజలు యువత మాదకద్రవ్యాల బారిన పడిన యెడల డి అడిక్షన్ సెంటర్ లేదా డవ్ సెంటర్, రిమ్స్ నందు ప్రత్యేక వార్డును ఏర్పాటు చేసి డాక్టర్లచే పర్యవేక్షించబడుతుందని, మాదక ద్రవ్యాల కు బానిసైన వారిని ఈ వైద్యం అందజేసి బాగు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, సిహెచ్ నాగేందర్, ఇన్స్పెక్టర్లు,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ సిబ్బంది, యోగ అధ్యాపకులు పోలీసు ఏఎస్ఐ రమేష్, మరియు కానిస్టేబుల్ రాజు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భూ మోసం కేసులో భర్త అరెస్ట్.. పరారీలో భార్య




ఆదిలాబాద్ టౌన్ :అమృత్ తెలంగాణ: ఫారెస్ట్ భూమిని తనదంటూ లేఔట్ ప్లాట్లు చేసి విక్రయించిన నిందితుడిని, ఫోర్జరీ చీటింగ్ కేసులో అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు డీఎస్పీ జీవన్ రెడ్డి తెలిపారు. నిందితుడిని కోర్టులో హాజరు పరచగా క్కర్టు 14 రోజుల పాటు రిమాండ్ విధించినట్లు వెల్లడించారు. ఈ కేసులో భర్త అరెస్ట్ కాగా భార్య వకులభరణం రజని పరారీలో ఉన్నట్లు వెల్లడించారు. శనివారం మావల పోలీస్ స్టేషన్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి కేసు వివరాలు వెల్లడించారు. 2010 సంవత్సరంలో ఖానాపూర్ శివారులో గల ఫారెస్ట్ భూమిని తన పేరుతో ఉందంటూ నమ్మించి ప్లాట్లు చేసి విక్రయించగా అందులో నాలుగు ప్లాట్లు నంబర్స్ 57 58 59 60 లను మూడు లక్షల 30 వేలకు బాధితురాలు కొనుగోలు చేస్తుంది. 2022లో ఫారెస్ట్ అధికారులు ఆస్థలన్నీ తమ ఆధీనంలోకి తీసుకున్నారు. అప్పుడు అది ఫారెస్ట్ భూమి అని బాధితులకు తెలుస్తుంది. ఈ సందర్భంలో బాధితులు తమ డబ్బులను తిరిగి ఇవ్వాలని, ఫారెస్ట్ భూమిని తమకు డబ్బులకు అమ్మారని నిందితులను అడగగా వారు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ కోర్టులో చూసుకోవాలని, మీకు నచ్చిన వారికి చెప్పుకోమని బెదిరించడంతో బాధితులకు ఫోర్జరీ మోసం చేయడం జరిగిందని తెలిపారు. ఈ విషయంపై మావల పోలీస్ స్టేషన్ లో బాధితురాలు శోభ ఫిర్యాదు చేయగా సెక్షన్లు 420,467,468,471,290, 506 r/w 34 ఐపిసి కింద కేసు నమోదు చేశారు. విచారణ జరగగా ప్రధాన నిందితుడు వకులాభరణం ఆదినాథ్ ను అరెస్టుచేశారు. భార్య రజిని పోలీసులకు దొరకకుండా పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులను ఫారెస్ట్ అధికారులను విచారణ చేయగా అది ఫారెస్ట్ భూమి అని తేలిందని తెలిపారు. భూ అక్రమార్కులపై ఉక్కు పాదం మోపి దిశగా జిల్లా పోలీస్ యంత్రాంగం కఠిన చర్యలను తీసుకుంటుందని, ప్రజలను మోసం చేస్తూ, పత్రాలను సృష్టిస్తూ ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని డిఎస్పీ హెచ్చరించారు. సమావేశంలో సీఐ స్వామి, ముజాహిద్, రవీందర్ ఉన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం..




జన్నారం :అమృత్ తెలంగాణ: సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం అని కాంగ్రెస్ పార్టీ జన్నారం పట్టణ అధ్యక్షుడు దూమల్ల రమేష్ అన్నారు. శనివారం జన్నారం పట్టణానికి చెందిన మేకల శేఖర్ కు మంజూరైన 13 వేల రూపాయల సిఎం రిలీఫ్ఫండ్ నుండి వచ్చిన చెక్కను వారికి అందించారు. సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుంది అన్నారు. ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం విద్యా, వైద్యం కు అధిక ప్రాధాన్యత ఇస్తుంది అని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మామిడి పెల్లి ఇందయ్య నాయకులు బీరవేణి గంగన్న దుమల్ల ప్రవీణ్ ఐలవేణి శ్రీను చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# హమ్మయ్యా ఆ హీరోయిన్ హిట్టు కొట్టిందోచ్..!




రొమాంటిక్ సినిమాతో కెరీర్ మొదలు పెట్టిన కెతిక శర్మ తెరంగేట్రం చేసిన 4 ఏళ్ల తర్వాత హిట్ అందుకుంది. అందాల భామ కెతిక శర్మ ఆకాష్ పూరీ చేసిన రొమాంటిక్ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. అంతకుముందు డబ్ స్మాష్ వీడియోలతో సోషల్ మీడియాలో క్రేజీ ఫాలోయింగ్ ఏర్పరచుకున్న అమ్మడు తెలుగు ఆఫర్ అందుకోగానే సూపర్ అనిపించుకుంది. ఐతే రొమాంటిక్ సినిమాలో కెతిక గ్లామర్ షో మెప్పించినా సినిమా వర్క్ అవుట్ కాలేదు. ఇక ఆ తర్వాత అశ్వద్ధామ చేసినా అది తుస్సుమన్నది. హీరోయిన్ గా చేసిన సినిమాలు ఫ్లాప్ అయితే ఆ కథానాయికలకు అవకాశాలు రావడం కష్టం. కెతిక విషయంలో కూడా అదే జరిగింది. ఈ క్రమంలోనే పవన్ కళ్యాణ్, సాయి ధరం తేజ్ చేసిన బ్రో సినిమాలో కూడా నటించింది కెతిక. అది కూడా అంతగా కెరీర్ కి హెల్ప్ అవ్వలేదు. ఐతే కెరీర్ డైలమాలో పడిన ఈ అమ్మడు శ్రీవిష్ణు సినిమా ఛాన్స్ అందుకుంది. సింగిల్ అంటూ వచ్చిన సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. వణుకు పుట్టించే హారర్ కామెడీతో కమెడియన్ రొమాంటిక్ సినిమాతో కెరీర్ మొదలు పెట్టిన కెతిక శర్మ తెరంగేట్రం చేసిన 4 ఏళ్ల తర్వాత హిట్ అందుకుంది. సింగిల్ సినిమాలో కెతిక లుక్స్ కూడా చాలా బాగున్నాయి. అమ్మడు కాస్త స్లిమ్ గా మారినట్టుగా ఉంది. అవకాశాల కోసం తమని తాము మార్చుకునే హీరోయిన్స్ కి కచ్చితంగా టాలీవుడ్ లో మంచి ఎంకరేజ్ మెంట్ ఉంటుంది. రొమాంటిక్ సినిమాతోనే తెలుగు ఆడియన్స్ లో హాలిలిట్ ఇమేజ్ తెచ్చుకున్న కెతిక ఫైనల్ గా సింగిల్ తో సక్సెస్ రుచి చూసింది ఈ సింగిల్ ఇచ్చిన హిట్ జోష్ తో కెతిక ఇక మీదట ఇదే సక్సెస్ ఫాం కొనసాగిస్తుందేమో చూడాలి. సినిమా కథల విషయంలో హీరోయిన్స్ అందరు చేసే తప్పులనే చేస్తూ వచ్చింది కెతిక శర్మ. కేవలం రెండు డైలాగ్స్, 3 పాటల్లో కనిపించే సినిమాలు చేసినా లెక్క పెట్టుకోవడానికి తప్ప కెరీర్ కు ఎలాంటి ఉపయోగం ఉండదు. ఐతే ఇప్పుడిప్పుడే రియాలిటీని అర్థం చేసుకుంటున్న కెతిక ఇక మీదట కథల విషయంలో జాగ్రత్త పడే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. సింగిల్ హిట్ జోష్ లో ఉన్న కెతిక ఇదే ఊపులో మరో సినిమా అవకాశం అందుకుని అది కూడా సక్సెస్ కొడితే మాత్రం ఇక అమ్మడికి టాలీవుడ్ కెరీర్ కి ఇబ్బంది ఉండదని ఫిక్స్ అవ్వొచ్చు.

# నాగార్జున సెంచరీ గ్యాంగ్ స్టర్ బ్యాక్ డ్రాప్ లోనా!




కింగ్ నాగార్జున 100 చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా ప్లాన్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ల్యాండ్ మార్క్ చిత్రం కావడంతో? పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. కింగ్ నాగార్జున 100 చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా ప్లాన్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ల్యాండ్ మార్క్ చిత్రం కావడంతో? పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. స్టోరీ విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ అవ్వడంలేదు. ఇప్పటికే చాలా మంది దర్శకులు స్టోరీలు వినిపించారు. కానీ ఆవేవి కింగ్ ని మెప్పించలేకపోయాయి. నచ్చిన స్టోరీల విషయంలో సరైన డెవలప్ మెంట్స్ కుదరడంతో ముందడుగు పడలేదు. ఈ నేపథ్యంలో తమిళ్ డైరెక్టర్ రా కార్తీక్ పేరు తెరపైకి వచ్చింది. ఇతడేమి స్టార్ డైరెక్టర్ కాదు. సక్సెస్ రికార్డులేవు. రెండు చోట్లా కూడా ఈ సినిమా పెద్దగా ఆడలేదు. అయితే నాగ్ ఇప్పుడీ డైరెక్టర్ వైపే మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ఇటీవలే స్టోరీ వినిపించినట్లు ఇప్పటికే ప్రచారంలో ఉంది. వణుకు పుట్టించే హారర్ కామెడీతో కమెడియన్ తాజాగా ఇదొక మాఫియా బ్యాక్ డ్రాప్ లో డిఫరెంట్ జోనర్ కథ అని తెలిసింది. స్టోరీలో ఆ పాయింట్ కే నాగార్జున ఆసక్తిగా ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే ప్రథమార్ధం పూర్తి స్టోరీని నేరేట్ చేసాడట. అది నాగ్ కి బాగా నచ్చింది. ప్రస్తుతం ద్వితియార్ధం కథ రెడీ అవుతుందని సమాచారం. ఇటీవలే స్టోరీకి సంబంధించి పనులు ఎంతవరకూ వచ్చాయని నాగార్జున స్వయంగా ఫోన్ చేసి వివరాలు ఆరా తీసారట. అందుకు కార్తీక్ మరో రెండు..మూడు నెలలు సమయం పట్టొచ్చాని చెప్పారట. దీంతో నాగ్ కూడా కావాల్సినంత సమయం తీసుకుని ద్వితి యార్ధం బాగా ఉండేలా చూడమన్నారట. సెకెండ్ హాఫ్ నచ్చితే నాగ్ సెంచరీ కన్ఫమ్ అయినట్లే. ప్రస్తుతం నాగార్జున 'కూలీ','కుభేర' చిత్రాల్లో కీలక పాత్రలు పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఈ రెండు సినిమా కథలు కూడా గ్యాంగ్ స్టర్ స్టోరీలే. దీంతో నాగ్ ఆ స్టోరీలకు బాగా కనెక్ట్ అయినట్లు కనిపిస్తుంది.

# నోరాతో పోటీపడలేక చేతులెత్తేసారు



ఇటీవల విడుదలైన నెట్ఫ్లిక్స్ సిరీస్ లో ఎవరు ముచ్చటించినా నోరా లుక్స్ గురించి , అందం గురించి మాత్రమే మాట్లాడుకుంటున్నారు. బాహుబలి మనోహరిగా నోరా ఫతేహికి ఉన్న గుర్తింపు అంతా ఇంతా కాదు. యూత్ లో నోరాను ఆరాధించి, ప్రేమించే వీరాభిమానులు న్నారు. అందుకే బాలీవుడ్ లో ఎంత పోటీ ఉన్నా, కెరీర్ పరంగా క్షణం తీరిక లేకుండా ఏల్తోంది. తనదైన అందం ఆకర్షణ, అద్భుతమైన డ్యాన్సింగ్ నైపుణ్యంతో నోరా ఫతేహి ఈ డికేడ్ లో గుబులు పుట్టిస్తోంది. ఇటీవల విడుదలైన నెట్ఫ్లిక్స్ అందం గురించి మాత్రమే మాట్లాడుకుంటున్నారు. ముఖ్యంగా నోరా బంగారు రంగు బికినీలో గుబులు రేపిన తీరు గురించి చర్చిస్తున్నారు. ఇందులో భూమి పెడ్నేకర్ లాంటి భామ రసవత్తరమైన సన్నివేశాల్లో కనిపించినా కానీ, నోరాషో స్టాపర్ గా నిలిచింది. ఇక ఇందులో ఇషాన్ ఖట్టర్ , భూమి పెడ్నేకర్ ప్రధాన పాత్రల్లో నటించగా, నోరా పరిమిత సమయం మాత్రమే కనిపిస్తుంది. జీనత్ అమన్, సాక్షి తన్వర్, విహాన్ సమత్, మిలింద్ సోమన్, చంకీ పాండే వంటి ప్రతిభావంతులైన తారలు ఈ సిరీస్ లో నటించారు. కానీ ఇది చెత్త కథ, కథనాలతో విసిగించిందని రివ్యూవర్లు పేర్కొన్నారు. ఈ సిరీస్ కి ప్రధాన ఆకర్షణ ఏది? అంటే నోరా ఫతేహి అందచందాలు, బికినీ యాక్ట్ అని చెబుతున్నారు. నోరా ఫోటోలు వీడియోలు కూడా అంతర్జాలంలో వైరల్ అవుతున్నాయి. నోరా ది రాయల్స్ లో ప్రిన్సెస్ ఆయేషా అనే పాత్రలో నటించింది. ఇషాన్ ఖత్తర్ మాజీ ప్రేయసిగా స్టీమీ సన్నివేశాల్లో జీవించింది.



మేఘా హాట్ ఇన్ శారీ

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- sigidiamruth404@gmail.com